# ప్రధాని మోదీకి మంత్రి తుమ్మల లేఖ

- వ్యవసాయ యంత్ర పరికరాలపై 12 శాతం జీ.ఎస్.టీ మినహాయింపు చేయాలని విజ్ఞప్తి
- ప్రధాని మోదీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు తుమ్మల లేఖ
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల లేఖలు
- యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలి
- ఎవరైనా డీలర్లు ఎక్కువ ధరకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన వ్యవసాయ రంగం మన జనాభాలో అరవై ఐదు శాతంపైగా జనాభాకు జీవనాధారం. దేశ జనాభాకు సరిపడా ఆహార ధాన్యాలు పంటలు ఉత్పాదకతలో ఆధునిక సాగు పద్ధతులు రైతాంగం అమలు చేయాలంటే వ్యవసాయ యాంత్రీకరణ దిశగా రైతులను ప్రోత్సహించాలి.కానీ వ్యవసాయ యంత్రాలు పరికరాలు పై 12 శాతం జీఎస్‌టీ విధించడం వల్ల రైతాంగం కు ఆర్థిక భారంగా మారింది.సన్నకారు రైతులు వ్యవసాయ పరికరాలు కొనే స్థోమత లేక సాగు యాజమాన్య పద్ధతులు పాటించ లేక దిగుబడులు తక్కువగా ఉండటం సాగు పెట్టుబడులు భారంగా మారాయి. ..ఆధునిక సాగు యాజమాన్య పద్ధతులు పాటించేలా కూలీల కొరత పెట్టుబడులు భారం లేకుండా సన్నకారు రైతులకు మేలు జరిగేలా 12 శాతం జీ ఎస్ టీ మినహాయించడం చేయాలని ప్రధాని మోదీ కి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు లేఖ రాశారు. తెలంగాణ రైతాంగంకు మాత్రమే కాకుండా యావత్ దేశ వ్యాప్తంగా రైతాంగం కు మేలు చేసేలా 12 శాతం జీఎస్‌టీ మినహాయించడం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. రైతులకు యూరియా స్టాక్ ఎప్పుడు వస్తుందో తెలిసేలా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని మంత్రి తుమ్మల జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. యూరియా లభ్యతపై జిల్లా వ్యవసాయ అధికారులతో వ్యవసాయశాక కమిషనరేట్ లో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలి అని అన్నారు. జిల్లాలకు వచ్చే యూరియా ముందుగానే తెలియపరచడం జరుగుతుంది కాబట్టి ఆ రేక్ నుంచి వివిధ జిలాల్లకు వెంటనే యూరియాను తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్ పోర్టింగ్ లో సమస్యలు ఉన్నట్టయితే కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. మండలాల వారిగా యూరియా స్టాక్ అవసరాలు తెలుసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే ప్రైవేట్ డీలర్ల వద్ద నున్న యూరియా నిలువలను కూడా రైతులకు అమ్మే విధంగా చూడాలని మరియు క్యూ లైన్ లేకుండా చూడాలని సూచించారు. మండలాలలో ప్రతి స్టాక్ పాయింట్ వద్ద యూరియా నిలువలను మానిటర్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడకు యూరియాను తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎవరైన ప్రైవేట్ డీలర్లు ఎక్కువ ధరకు అమ్మినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిస్టాక్ పాయింట్‌ను మండల వ్యవసాయ అధికారులతో, ఏఈఓలతో నిత్యం పర్యవేక్షించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ త్వరగా ప్రారంభంకావడం, వర్షాలు ముందుగా రావడం, సాగర్ నీరు త్వరగా విడుదల చేయడంతో జూన్ లో వేయవలిసిన పత్తి, మొక్కజొన్నలాంటి పంటలు ముందుగానే వేసుకోవడం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్రం యూరియా సరఫరా చేయక పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. యూరియా అమ్మకాలలో పాస్ బుక్ అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. రైతులు నానో యూరియాను వాడేలా ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డైరెక్టర్ డాక్టర్ గోపి ఇతర అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలి

- వాటాకు తగినవిధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదు
- జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** జీఎస్టీ కౌన్సిల్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను ఏర్పాటు చేసి, జీఎస్టీ పన్ను స్లాబుల సవరణ పన్ను రేట్ల మార్పులపై సిఫారసుల బాధ్యతను అప్పగించింది. మంత్రుల బృందంలో సభ్యుడైన ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో మాట్లాడుతూ, జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో, వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14 శాతం వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు.

3



నవభూమి
హైదరాబాద్
22 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:12
www.epaper.navabhoomi.in

# 12 ఏళ్ల సహస్ర హత్య ఘటన.. ఇంకా మిస్టరీలోనే!

- సవాల్‌గా మారిన కేసు







**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 21:** కూకట్ పల్లి దయార్గూడలో పట్టపగలు ఓ చిన్నారి హత్యకు గురై నాలుగు రోజులు గడిచినా.. హంతకుడు ఎవరో, కారణం ఏమిటో ఇంకా పోలీసులకు దొరక లేదు. విచక్షణారహితంగా, మానవత్వం మరిచేలా 20 సార్లు కత్తిపోట్లతో అమానుషంగా బలి తీసుకున్న ఈ కేసు ఇప్పుడు సస్పెన్స్ థ్రిల్లర్ లా మారింది. ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ఐదు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఇంటి ఆవరణ, వీధులు, భవనం అంతటా సీసీ ఫుటేజీలు వడకట్టారు. కాగా ఘటన జరిగిన రోజు సిసి ఫుటేజీలో ఉదయం 9:57 నిమిషాలకు ఒక వ్యక్తి నక్కినక్కి చూశాడనే అస్పష్ట దృశ్యం దొరకగానే ఆ కోణంలో విచారణ సాగుతోంది. కానీ అతడు ఎవరు? ఎందుకు ఆ భవనం చుట్టూ తిరిగాడు? అనేది ఇంకా పోలీసులకు మిస్టరీగానే ఉంది.

**పేరెంట్స్‌పై విచారణ... కానీ క్లూస్ లేవు**

గురువారం సహస్ర తల్లిదండ్రులను ఏకంగా ఏడు గంటలపాటు పోలీసులు విచారించారు. కుటుంబ గొడవలేమైనా ఉన్నాయా ? పాత కక్షలేమైనా ఉన్నాయా ? అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా ? అన్న దానిపై ప్రశ్నలు వర్షంలా కురిపించారు. కానీ మా మీద ఎవరి తో గొడవ లేదు, ఎవరిపైనా అనుమానం లేదు అన్న సమాధానమే లభించింది. దీంతో కేసు మళ్లీ మొదటి లాగే చిక్కుముడిగా మారింది. చిన్నారి సహస్రను చంపింది ఎవరు ? ఆగంతకుడా ? పరిచయమైన వ్యక్తా? లేక కుటుంబ పరిధిలో ఎవరో? అన్న అనుమానాల మధ్యలో ప్రజల్లో రూమర్లు ఊపందుకుంటున్నాయి. హంతకుడు ఇంకా అదే పరిసరాల్లో తిరుగుతున్నాడేమో అన్న భయంతో స్థానికులు రాత్రిళ్లు భయపడుతున్నారు.

**సవాల్‌గా మారిన కేసు...**

సాధారణ హత్యకేసు లాగా కాకుండా, ఈ కేసులో మూడో వ్యక్తి ప్రవేశించినట్టు ఆధారాలు లభించడం లేదు. ఇంత దారుణానికి పాల్పడిన వ్యక్తి, ఇలా ఆచూకీ లేకుండా ఉండటం పోలీసులకు ఇప్పటి వరకు తలనొప్పిగా మారింది. సీసీఎస్, ఎస్ఓటీ, లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్, ఎస్బీ శాఖలు కలిసీ కూడా అంతుచిక్కని ఈ పజిల్‌ను పసి గట్టలేకపోతున్నాయి. పోలీసుల శ్రమ ఎప్పుడు ఫలిస్తుందనేది చూడాల్సి ఉంది.

**ఇంకా ఎప్పుడు వీడుతుంది మిస్టరీ..?**

సహస్ర కుటుంబం నివసిస్తున్న భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న భవనాల వారందరినీ ఒక్కొక్కరిని విడిగా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. కాని ఇంకా కచ్చితమైన ఆధారం లభించలేదు. చిన్నారి హత్యకు సంబంధించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కేసు ఎప్పుడు ఛేదిస్తారో ? లేక ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో అనేది అందరి మనసులో నిలిచిన ప్రశ్నగా మారింది.

# రోడ్ల డ్యామేజ్ వివరాల నివేదిక త్వరగా సిద్ధం చేయండి

- స్టేట్ రోడ్స్, ఎన్‌హెచ్ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయండి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

2



# పనుల జాతర 2025 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క అడ్లూరు లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21-** పనుల జాతర లో భాగంగా రూ. 2198 కోట్లతో చేపట్టే 101589 పనుల వివరాలను మీడియాకు వెల్లడించిన మంత్రి సీతక్క మంత్రి సీతక్క పనుల జాతరలో పాల్గొనాలని ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా లేఖలు రాశాను ప్రజలకు ఉపాధితో పాటు, గ్రామాల రూపు రేఖలను మార్చేందుకు పనుల జాతర తోడ్పడుతుంది ప్రజలంతా ఉత్సాహంగా పనుల జాతరలో పాల్గొనాలి

# ఇందిరానగర్ విద్యుత్ సమస్య పరిష్కరించడానికి కృషి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు విద్యుత్ శాఖ వారు ఇంద్రనగర్‌లో ఎమర్జెన్సీ త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం 5 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టామని టిఆర్ఎస్ సీనియర్ లీడర్ అనిల్ కిషోర్ గౌడ్ తెలిపారు. గురువారం ఈ మేరకు విద్యుత్ కఅధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఈ ఎండీ హాఫ్, ఏఈ అఖిల్, లైన్ ఇన్‌స్పెక్టర్ గుప్తా, లైన్‌మెన్ రామకృష్ణ, నాయకులు జె.మొదల్ కిషోర్. నర్సింగ్,ఫరీద్,రాజేష్,ప్రభాకర్,విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21:** పార్లమెంట్ భవన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా లోక్‌సభ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,రామసహాయం రఘురాం రెడ్డి డాక్టర్ మల్లు రవి కూడా పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**గార్ల, నవభూమి, ఆగస్టు 21:** యూరియా కోసం గార్ల కార్యాలయం ఎదుట గురువారం తెల్లవారుజాము నుంచే మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో బారులు తీరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత ఉండటం, ప్రస్తుత సమయంలో వరి, పత్తి పంటలకు యూరియా తప్పని సరి కావడం, బయట మార్కెట్లో యూరియా అందుబాటులో లేకపోవడం తో రైతులు తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధులు, చిన్నారులతో మహిళలు క్యూలో నిలబడ్డారు. క్యూలైన్లలో పలువురు తోపులాట చేసుకోవడం తో గార్ల - బయ్యారం సిఐ రవి కుమార్ ఆధ్వర్యంలో గార్ల ఎస్ఐ రియాజ్ పాష పోలీస్ సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు

# సీనియర్ జర్నలిస్టులకు, జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

- కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21-** దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా, అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో,జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు,ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ,జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని,ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

# వరదల వల్ల ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని రోడ్ల డ్యామేజ్ వివరాల నివేదిక త్వరగా సిద్ధం చేయండి

- స్టేట్ రోడ్స్, ఎన్‌హెచ్ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయండి
- అతి త్వరలో హ్యామ్ విధానం ద్వారా మెరుగైన,నాణ్యమైన రోడ్లు వేసుకోబోతున్నాం
- కేంద్రం నుండి క్లియరెన్స్ రావాల్సిన ఎన్ హెచ్ ప్రాజెక్ట్స్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21:** డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం నాడు ఆర్ అండ్ బి శాఖ పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఈఎన్సి జయ భారతి,సి.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఎస్.ఈ ధర్మారెడ్డి పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని రోడ్ల డ్యామేజ్ వివరాలపై నివేదిక రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రోడ్ బ్రీచెస్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేట్ రోడ్స్, ఎన్ హెచ్ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల వివరాలు అడిగిన మంత్రి వాటి లైఫ్ టైమ్ నమోదు చేయాలని సూచించారు. పూర్తి శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. సుమారు 1000 కోట్ల వరకు ఆర్ అండ్ బి శాఖ రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అతి కొద్ది రోజుల్లోనే హ్యామ్ విధానం ద్వారా మెరుగైన, నాణ్యమైన రోడ్లు వేసుకోబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఈ సీజన్ వర్షాలు తగ్గుముఖం పెట్టగానే పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి ప్రణాళిక బద్ధంగా వెళ్తుందని చెప్పారు. కేంద్రం నుండి క్లియరెన్స్ రావాల్సిన ప్రాజెక్ట్స్ పై ఆరా తీసిన మంత్రి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. తాను ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేంద్ర పరిధిలోని ప్రాజెక్ట్స్ పై మాట్లాడానని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తులు కూడా ఇచ్చామని వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి గుర్తు చేశారు.

ఖానాపూర్ నుండి బెల్లాం,ఉట్నూర్ నుండి గుడి అత్నూర్ రోడ్ మార్గం పై మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

## గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే

## కోటి రూపాయల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది.గోకుల్ నగర్‌లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్,శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్న రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** జిల్లాలో వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ దివిటిపల్లి మహారాజా ఫ్యాక్టరీకి దెబ్బతిన్న రోడ్లు పరిశీలించారు అలాగే రాందాస్ తండా రోడ్డు పరిశీలించారు అనంతరం చిట్టబోయినపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను పరిశీలించి విద్యార్థినిలతో భోజనం చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి, అడిషనల్ కలెక్టర్స్ శివేంద్ర ప్రతాప్, ఏనుగురు నరసింహారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి, జిల్లా అడిషనల్ కలెక్టర్స్ శివేంద్ర ప్రతాప్, ఏనుగు నరసింహారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా మాజీ సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతుడైన హార్పల్ సింగ్ భారత సైన్యంలో నాలుగు దశాబ్దాలకు పై చిలుకు విశిష్ట సేవలు అందించారు. దేశ సరిహద్దులలో రహదారుల సంస్థలో డైరెక్టర్ జెనరల్ గా విధులు నిర్వహించడంతో పాటు భారత సైన్యం ఇంజినీర్ ఇన్ చీఫ్ గా ముఖ్య భూమిక పోషించారు. ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ గా భారత సైన్యంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో రోహ్తాంగ్ పాస్ కింద అటల్ టన్నెల్ అరుణాచల్ ప్రదేశ్ లో సెల%ఁ%నేచివ్ టన్నెల్ ల నిర్మాణాలు ఆయన ఆధ్వర్యంలో విజవంతం అయ్యాయి. అంతే గాకుండా హిమాలయాల ప్రాంతంలో అత్యంత క్లిష్టతరమైన భౌగోళిక పరిస్థితిలను అధిగమించి సొరంగాలను నిర్మించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన హార్పల్ సింగ్ అమెరికాలోని ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయం నుండి ఉన్నత చదువులు పూర్తి చేశారు. అపార అనుభవంతో పాటు జాతీయ,అంతర్జాతీయ సంస్థలలో గౌరవ ప్రదమైన విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయ రోడ్ ఫెడరేషన్ కు అధ్యక్షుడిగా,భారత ఇనిస్ట్యూషన్ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ ఉపాధ్యక్షుడిగా ,ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ బ్రిడ్జి ఇంజినీర్స్ చైర్మన్ గా ఇండస్ట్రీ కనస్ట్రక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ కు వైస్ ప్రెసిడెంట్ గా ఆయన విధులు నిర్వరించారు. సొరంగమార్గాల నిర్మాణంలో ఆయానకున్న అపార అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ నీటిపారుదల శాఖా చేపడుతున్న సొరంగాల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు సొరంగ మార్గాల ఏర్పాటులో ఎదురయ్యే సాంకేతిక సమస్యల నివారణలో ఆయన కున్న సాంకేతిక నైపుణ్యాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకం చేసినట్లు రాష్ట్ర నీటి పారుదల సలహా దారుడిగా నియామకం జరిపింది. రాష్ట్ర నీటిపారుదల శాఖను ఆధునిక పరిజ్ఞానం వైపు నడిపించడంతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకం చేపట్టింది. ఇప్పటికే డిజైన్ విభాగం పునర్ వ్యవస్థీకరణ చేపట్టడంతో పాటు వివిధ విభాగాలలో నిపుణుల నియమకాలను చేపట్టి నీటిపారుదల శాఖాను బలోపేతం చేస్తున్న నేపద్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పనులను వేగవంతం చేస్తున్న ఆ శాఖకు ఈ నియామకం ఖచ్చితంగా ఓ మైలు రాయిలా నిలిచి పోతుంది సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలు పాటించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం భద్రతకు ఈ నియామకం దోహద పడుతుంది. తద్వారా నీటిపారుదల శాఖా శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవడానికి హార్పల్ సింగ్ నియామకం తోడ్పడు తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# 5-స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణి విడుదల

**ఖైరతాబాద్ ఆగస్టు 21 (నవభూమి ప్రతినిధి)** 5 ఏళ్ల వారంటీతో భారతదేశ మొట్టమొదటి శక్తి సామర్థ్యం గల 5-స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేసిన కెన్‌స్టార్ ప్రత్యేకమైన సాంకేతిక ఆవిష్కరణ, డిజైన్‌తో కూలింగ్‌ను పునర్నిర్వచించిన 'కెన్‌స్టార్ పవర్ ఆఫ్ 5' 5 ఏళ్ల వారంటీతో పరిశ్రమలో మొట్టమొదటి 5-స్టార్ బి ఈ ఈ సర్టిఫైడ్ ఎయిర్ కూలర్ శ్రేణి దాదాపు 3 దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ల లో ఒకటైన కెన్‌స్టార్, భారతదేశ మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎనర్జీ ఎఫిషియంట్ ఎయిర్ కూలర్‌ల ప్రత్యేక శ్రేణిని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఈ కొత్త శ్రేణి కూలర్‌లు 5 ఏళ్ల వారంటీని అందిస్తూ సాటిలేని మనశ్శాంతితో వస్తాయి. ఈ అత్యాధునిక ఆవిష్కరణ కెన్‌స్టార్ "ది పవర్ ఆఫ్ 5" ప్రచారానికి శక్తినిస్తుంది. ఇది సుస్థిరత్వం, శక్తి సామర్థ్యం పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. రాజీలేని కూలింగ్ పనితీరును అందిస్తుంది, కొనుగోలుదారుల నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది.కెన్‌స్టార్‌లో, ఆవిష్కరణ అనేది కేవలం సాంకేతికత గురించి కాదు, జీవితాలను మెరుగుపరచడం, నమ్మకాన్ని పెంపొందించడం, కొనుగోలుదారులకు శాశ్వత విలువను సృష్టించడం గురించి. ఈ కొత్త శ్రేణి ఎయిర్ కూలర్లు అత్యాధునిక సాంకేతికతతో శక్తి సామర్థ్యాన్ని మిళితం చేస్తాయి. విద్యుత్ వ్యయాలను ఆదా చేస్తూ అత్యు త్తమ కూలింగ్ పనితీరును నిర్ధారిస్తాయి. పవర్ ఆఫ్ 5తో పాటు, కూలర్ల బి ఎల్ డి సి. మ్యాక్సీ టెక్నాలజీ శక్తి వంతమైన గాలి డెలివరీ కోసం . క్యాడ్రా ఫ్లో టెక్నాలజ, మెరుగైన కూలింగ్, మన్నిక కోసం హైడ్రో డెన్స్ మెష్ హానీకాంబ్ కూలింగ్ పాడ్ బలమైన పనితీరు, ఎక్కువ జీవితకాలం కోసం. హీవీ డ్యూటీ డబుల్ బాల్ బేరింగ్తో మోటార్ అమర్చబడి ఉంటాయి.ఈ సందర్భంగా లికెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్‌లి మాట్లాడుతూ, "కొత్తగా ప్రవేశపెట్టబడిన బి ఈ ఈ 5-స్టార్ రేటింగ్ కలిగిన కెన్‌స్టార్ కూలర్ల శ్రేణి సుస్థిరత్వం పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. ఇది మరింత పర్యా వరణ అనుకూల, శక్తి-సమర్థవంతమైన రేపటి కోసం భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. కెన్‌స్టార్‌లో, నిజమైన విజయం మనం సాధించే మైలురాళ్ల ద్వారా కాదు, మనం సేవ చేసేవారికి మనం అం దించే చిరునవ్వుల ద్వారా కొలవబడుతుందని మేం విశ్వసిస్తున్నాం. మేం రూపొందించే ప్రతి ఉపకరణం కచ్చితత్వం, నాణ్యత, రోజువారీ జీవితాన్ని




మెరుగుపరిచే వాగ్దానంతో రూపొందించబడింది. అత్యుత్తమ సామ ర్థ్యం, రాజీలేని నాణ్యత, అసాధారణమైన మన్నిక మరియు మేము సేవ చేసే ప్రతి ఇంటికి విశ్వసనీయత వాగ్దానంతో పాటు సాటిలేని పనితీరును ఒకచోట చేర్చడానికి మా అంకితభావాన్ని పవర్ ఆఫ్ 5 సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.కెన్‌స్టార్ నేషనల్ సేల్స్ హెడ్ సంతోష్ భామ్రే మాట్లాడుతూ, "భారతదేశంలో మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం మా కస్టమర్ల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వారు మరింత సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకోడానికి వీలు కల్పిస్తుంది. 5 ఏళ్ల వారంటీతో పాటు ఈ గుర్తింపు అనేది సాంకేతిక ఆవిష్కరణలు, అత్యుత్తమ శక్తి సా మర్థ్యం, నాణ్యతపై రాజీపడకుండా పోటీ ధరలకు ఉత్పత్తులను అందించడంలో కెన్‌స్టార్ నిబద్ధతకు నిజమైన ఆమోదం" అని అన్నారు.గత 29 సంవత్సరాలుగా, కెన్‌స్టార్ నాణ్యత, ఆవిష్కరణ, విశ్వసనీయతను మిళితం చేసే ఉత్పత్తులను అంది స్తూ, వినియోగదారుల జీవితాల్లో ఆనందాన్ని తీసుకువస్తోంది. ఈ తాజా ఆవిష్కరణతో, భారతీయ కుటుం బాల మారుతున్న అవసరాలను తీర్చడమే కాకుండా వాటిని అధిగమించే ఉపకరణాలను రూపొందించ డంలో బ్రాండ్ తన నిబద్ధతను కొనసాగిస్తోంది.నమ్మకం, నాణ్యత, సుస్థిరత్వంపై నిర్మించిన వారసత్వంతో, కెన్‌స్టార్ తాజా ఆవిష్కరణ గృహోపకరణాల రం గంలో తన నాయకత్వాన్ని పునరుద్ఘాటిస్తుంది. భారతదేశం అంతటా ఇళ్లలోకి ఆనందం, సౌకర్యం, సామర్థ్యా న్ని తీసుకురావడానికి బ్రాండ్ ప్రయాణంలో పవర్ ఆఫ్ 5 ఎయిర్ కూలర్‌ల ప్రారంభం మరొక మైలురాయి. విభిన్న కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన విస్తృతమైన కూలర్ శ్రేణి శైలి, కార్యాచరణ, ఆవిష్కరణలను మిళితం చేసి, శీతలీకరణ పరిష్కారాలలో కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేస్తుంది.

# రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలి

**(1 వ పేజీ తరువాయి)** వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14 శాతం వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14 శాతంవృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9% మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్టీ రేట్ల సరళీకరణ పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సమావేశంలో స్పష్టం చేశారు. లేనిపక్షంలో, పేద మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతింటాయని హెచ్చరించారు. అలాగే, ఆదర్శ వృద్ధి రేటు 14% పక్కన పెడితే గాని, ప్రస్తుత 8-9% వృద్ధి రేటును పక్కన పెడితే గాని, ప్రతిపాదనలు ఒంటరిగా పరిశీలిస్తే రాష్ట్రాలకు ప్రతికూల ఆదాయ వృద్ధికి దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాక, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణ రాష్ట్రాలు దేశ ఆదాయాలకు గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వాటాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగడం లేదని తెలిపారు. చివరగా, జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందుకు, ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు కొనసాగించి, దానివల్ల సమకూరే మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి, సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు, పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు.



# రామంతపూర్ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ





**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ విద్యుత్ షాక్ ఘటనలో మృతి చెందిన ఐదుగురి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గురువారం రాత్రి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. భాధితులకు న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ జలీల్ పాషా,మల్లేష్,ఉదయ్,అజ్మత్ పాషా,జంగారెడ్డి, రాజమల్లు, సందీప్, వెంకటేశ్వర్లు, సంతోష్, చంచులు,ముత్యాల జంగయ్య,వెంకటేష్, అశోక్ రెడ్డి,కరుణాకర్,సాయిలు,శోభ,సువర్ణ, వాసవి, ఇస్మాయిల్, సతీష్,ఆధ్వయ,అరుణ్,నరేష్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# శ్రీభక్తాంజనేయ స్వామి వారి లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్ -నవభూమి:** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తాంజనేయ స్వామి వారికి నిర్వహించిన లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించార, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సైదాబాద్‌లోని అబ్జర్వేషన్ హోమ్‌ను సందర్శించిన మంత్రి సీతక్క



ప్రారంభించిన మంత్రి సీతక్క హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఆకర్షణ అనే విద్యార్థిని ఏర్పాటుచేసిన లైబ్రరీని ప్రారంభించిన మంత్రి సీతక్క జ్ఞానాన్ని పెంపొందించేందుకు లైబ్రరీని ఏర్పాటు చేసిన విద్యార్థిని ఆకర్షణను ను శాలువాతో సత్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21** అబ్జర్వేషన్ హోమ్ విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలను వసతులను తెలుసుకున్న మంత్రి సీతక్క అబ్జర్వేషన్ హోమ్ ను శిక్షగా కాకుండా పరివర్తన కేంద్రంగా భావించాలని పిల్లలకు సూచించిన మంత్రి సీతక్క మారిన మనుషులుగా బయటికెళ్లాలని సూచించిన మంత్రి సీతక్క తెలిసో తెలియకో తప్పు చేసి ఉంటారు.. గతాన్ని మరిచి బాధ్యతగాని పౌరులుగా మారాలి అబ్జర్వేషన్ హోమ్ లో ఉండే జువెనైల్స్ కోసం లైబ్రరీని



# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** తెలంగాణలో రోజురోజుకు మరింత తీవ్రమవుతున్న ఎరువుల సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు రసాయనాలు,ఎరువుల శాఖ మంత్రి జే.పీ.నడ్డాకు విజ్ఞప్తి చేశారు.ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు గురువారం ఉదయం నడ్డాతో పార్లమెంట్ లోని ఆయన ఛాంబరులో భేటీ అయ్యారు. వానలు విస్తారంగా కురిసి వరి నాట్లు పడుతున్న ఈ కీలకమైన సమయంలో ఎరువుల కొరత కారణంగా రైతులు పడుతున్న కష్టాలు,బాధల గురించి కేంద్ర మంత్రి నడ్డాకు సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఖరీఫ్ సీజనులో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండగా రైతుల విలువైన కాలమంతా ఎరువుల కోసం క్యూలు కట్టి పడిగాపులు పడాల్సి



వస్తున్నదని మంత్రి నడ్డా ముందు ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచందద్రలు తమ ఆవేదన వెలిబుచ్చారు.వ్యవసాయ అవసరాలకు సరిపడు ఎరువులను (యూరియా) తెలంగాణకు వెంటనే అందేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ సురేష్ రెడ్డి, రవిచంద్రలు నడ్డాకు వినతిపత్రం సమర్పించారు.

# బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్యఅతిథిగా ఐటి మంత్రి శ్రీధర్ బాబు
- బ్రాహ్మణ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం
- బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి అధ్యక్షుడు మాజేటి వేణుగోపాల్
- తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు యన్ రామచంద్రరావు



**కీసర, ఆగస్టు 21,(నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి అభివృద్ధి సంక్షేమాన్ని చూడాలని కోరుకుంటూ వారికి విన్నపాన్ని తెలియజేసే విధంగా గురువారం నాగారం, దమ్మాయిగూడ, కీసర,చేర్యాల,షామీర్పేట్, చక్రిపురం తదితర గ్రామాల్లో ఉన్న బ్రాహ్మణులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు. ఆగస్టు 24వ తేదీన ఆదివారం నాగారం శివాలయం పక్కన మీనా ఫంక్షన్ హాల్ బ్రాహ్మణ ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్లుగా మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి. వెంకట రమణ అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, ఎం.వి నాగపరిమల, ఎం మాధవి, ఎస్.శ్రీదేవి, మహంకాళి రామమూర్తి, వి.శ్రీదేవి, ఎస్. శ్రీదేవి, బి. శివ ప్రసాద్, ఎల్.ఎస్. బద్రిరాజ్, జి.వి. ధనుంజయ్, పి సుధీర్ కుమార్,ఇలా ఎంతోమంది విశిష్టమైన అతిథులు హాజరవుతున్నారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బ్రాహ్మణ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్ అసోసియేషన్ బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి బిబిఎస్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు,మాజీ మంత్రి వేణుగోపాల చారి, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ రమణ చారి,అలాగే పలు ప్రముఖులు బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్నారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం తెలియజేస్తూ నాగారం దమ్మాయిగూడ,కీసర,చీర్యాల,షామీర్పేట్, చక్రిపురం ఏరియాలలో ఉన్న గ్రామంలో ఉన్న బ్రాహ్మణులు అందరూ కలిసి యోగక్షేమాలు, మంచి చెడ్డలు ఆత్మీయ పలకరింపు ఏర్పడాలనే సదుద్దేశంతోటే ఈ ఆత్మీయ కలయికలకు ఏర్పాటు చేశామని కార్యనిర్వహణ వర్గం తెలియజేసింది. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి శారద పీఠాధిపతి స్వామీజీలను కూడా పిలవడం జరిగిందని కనుక బ్రాహ్మణ సోదర సోదరీమణులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి రావాలని కోరారు.అలాగే లంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో పేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం



**ఖైరతాబాద్ ఆగస్టు 21( నవభూమి ప్రతినిధి)-** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 700 మంది పేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో మారం జగదీశ్వర్ అధ్యక్షులు తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరియు ఎం.సత్యనారాయణ గౌడ్ కోశాధికారి కేంద్ర సంఘం, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, మరియు కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి వైదిక శాస్త్ర, టీఎన్జీవో ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్, కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీ మహ్మద్ ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్ చావుష్, పాల్గొన్నారు. మీడియాతో పెద్దలు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ముజీబ్ కుటుంబ సభ్యుల, మిత్రుల మరియు తోటి ప్రభుత్వ ఉద్యోగుల ప్రోతబలంతో ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తాను భగవంతునికి సదా రుణపడి ఉంటానని తెలిపారు.

## వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21-** వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూ భారతి చట్టం అవగాహన,ఇందిరా మహిళా శక్తి, నూతన రేషన్ కార్డులు,మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, పరిసరా పరిశుభ్రత అనే అంశాలపై, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచే ప్రదర్శన నిర్వహించడం జరిగింది

**ప్రోగ్రాంలో పాల్గొన్న కళాకారులు..**01. షేక్ బాబాజీ 02, అన్నేమల్లె బిక్షపతి 03, లింగా శ్రీనివాస్ 04, వసంత లక్ష్మి 05, కరుణ 06, అమూల్య 07, జ్యోత్స్న 08, సత్యవాణి (మరియమ్మ) 09, నిఖిలేశ్వర్ 10, దీక్షిత 11, శ్రీనివాసరాజు, పాల్గొన్నారు

## రోడ్డు పనులను పరిశీలించిన: కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21: (నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం దేవేందర్ నగర్ మండలఆఫీస్ ముందు రోడ్డు పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయి నేత శ్రీనివాస్ జ్ఞాని తదితర నాయకులు పాల్గొన్నారు

# బోనాల పండుగలో దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి

## ■ గోపాలపురం ఎసిపిని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** బొనాల పండుగలో దళితుల పట్ల కుల వివిక్ష పాటించి దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గొపాలపురం ఎసిపి ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. గురువారంనాడు తుకారాం గెట్ అజాద్ చంద్ర శేఖర్ నగర్ కు చెందిన దళిత యువకుడు బొగే ఈశ్వర్ తన పై దాడి చెసిన వారి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించి న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గోపాలపురం ఎసిపి కి పొన్ చెసి నిందితుల అరెస్టు లో జాప్యం అరా తీశారు.నిందితుల ను తక్షణమే అరెస్టు చేసి బాధితులకు రక్షణ కల్పించాలని అదేశించారు. ఈ సందర్భంగా బాధితుడు బొగే ఈశ్వర్ మాట్లాడుతూ .తుకారాం గెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని అజాద్ చంద్రశేఖర్ నగర్ లో గత నెల 26 న బొనాల పండుగ లో వడ్డెర కులస్థలు మా పట్ల కుల వివక్ష కు గురి చెసి వడ్డెర కులానికి చెందిన వారు మూకుమ్మడి గా దాడి చేయడంతో గాంధి ఆసుపత్రి లో చికిత్స పొందామని చెప్పాతు.. దాడి పై పోలీసు స్టేషను లో పిర్యాదు చేసినప్పటికి కేసు నమోదు చేయడంలో కాలయాపన చేసి తుకారాం గేట్ పోలీసులు రాజీ ప్రయత్నాలు చేశారన్నారు. బాధితులు,దళిత సంఘాల ఒత్తిడి మేరకు దాదాపు 15 రోజుల తరువాత ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట ప్రకారం కేసు నమోదు చేసినప్పటికి %ఖీ×= అశీ 167/2025,ఙఫ్వ%: 6-8-25 నిందితులను నేటికి అరెస్టు చేయడం లో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు నిందితుల అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకొని దళితులకు రక్షణ కల్పించాలని కొరారు.

# 12 శాతం స్లాబ్‌ను తొలగించడాన్ని స్వాగతిస్తున్నాం

## ■ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలో భాగంగా 12 శాతంస్లాబ్‌ను తొలగించడం, కొన్ని వస్తువులు మరియు సేవలపై పన్ను రేట్లను తగ్గించడం ఉన్నది. ఈ ప్రతిపాదనకు మేము సూత్రప్రాయంగా స్వాగతం పలుకుతున్నమని జివిస్టి కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ఢిల్లీలో జరిగిన జివిస్టి కౌన్సిల్ సమావేశంలో ఆయన హాజరై పలు సూచనలు చేశారు. అదే సమయంలో, ఈ ప్రతిపాదనలో భాగంగా కొన్ని ఇతర వస్తువులు మరియు సేవలపై పన్ను రేట్లను పెంచే అంశం కూడా ఉంది అన్నారు. ఈ ప్రతిపాదనలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. దాంతో, వినియోగదారులకు లాభం చేరేలా చూసుకోవడంతో పాటు, రాష్ట్ర ఆదాయాలపై దీని ప్రభావం మరియు దానికోసం ఉండే పరిహార వ్యవస్థను కూడా అర్థం చేసుకోవాలనీ తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ ఇప్పటికే రేటు రేషనలైజేషన్ విషయాన్ని లోతుగా పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఒక మంత్రుల సమూహం ఏర్పాటు చేసింది. కాబట్టి, ఈ ప్రతిపాదనలను రేటు రేషనలైజేషన్‌పై ఉన్న ఆ మంత్రుల సమూహానికి పంపించడం సముచితమని భావిస్తున్నాను అన్నారు. వారు విషయాన్ని అన్ని కోణాల నుండి పరిశీలించి జీఎస్టీ కౌన్సిల్‌కు సిఫార్సులు చేస్తే, కౌన్సిల్ తగిన నిర్ణయం తీసుకోగలదనీ తెలిపారు. పరిహార %ఎవం౦% విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు చేస్తోంది. ఈ విషయాన్ని కూడా రేటు రేషనలైజేషన్ మంత్రుల సమూహానికి పంపడం సముచితమవుతుందనీ, తద్వారా వారు సమగ్ర సిఫార్సులు చేయగలరు అన్నారు. చివరగా, రాష్ట్రాల అభిప్రాయాలు ఎక్కువ సంఖ్యలో ప్రతిఫలించేలా రేటు రేషనలైజేషన్‌పై మంత్రుల సమూహం సభ్యత్వాన్ని పెంచడం కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు అనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశంలో వివరించారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేరే రోజు ఆసన్నమైంది

## ■ అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



**రాజేంద్రనగర్ నవభూమి ఆగస్ట్ 21-** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరే రోజు ఆసన్నమైందని ఇలాంటి అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కారుకొండ రమేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పరిధిలోని మల్కారం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇచ్చిన నిర్మాణ పథకం లో భాగంగా నందిగామ భారతమ్మ బాలరాజు ఇల్లు నిర్మించుకోవడానికి ముగ్గు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుకొండ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేరబోతుందని ముఖ్యంగా భారతదేశ ఎఐసిసి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా సొంత ఇల్లు లేని పేదవాడికి సొంత స్థానంలో ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేసినందుకు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు ప్రకాష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో 23 బేస్మెంట్ నిర్మించడం జరిగిందని, మరికొన్ని వీళ్లకు స్లాబులు కూడా వేయడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి కూడా ఎక్కడ అవినీతి జరగకుండా లబ్ధిదారుని అకౌంట్లోకి డైరెక్ట్ గా డబ్బులు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేదవాడు ఎంతో గర్వపడుతున్నారని, ఇల్లు లేని వారు చాలామంది ఉన్నారని వారికి కూడా ఇల్లు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కారం గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలుగుట శ్రీనివాస్, గ్రామ బీసీ సెల్ ప్రెసిడెంట్ నలుగుల రాఘవేందర్, సీనియర్ నాయకులు గూడూరు లింగమయ్య, రాకేష్ గౌడ్, రాజు గౌడ్, దండు రాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు శ్రీ లక్ష్మీ సుదర్శన యజ్ఞం పూజలు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం రెండో రోజు భక్తిశ్రద్ధలతో కొనసాగించారు ప్రజల అభీష్టం మేరకు యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం తెలిపారు శుక్రవారం మహా పూర్ణాహుతితో ముగిస్తాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్ ఇస సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని భక్తులకు విన్నవించారు యాగ ఆచార్యులు విజయ సారథి ఆలయ అర్చకులు రఘు పంతులు శ్రీనివాస్ పంతులు ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి శివరామకృష్ణ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ పొంగి పొర్లే సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి






**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** 134 డివిజన్ అల్వాల్ లో రామ్ నగర్ కాలనీ వైష్ణవి మాత గుడి దగ్గర డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని తెలుసుకొని అధికారులతో కలిసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గురువారం పర్యవేక్షించా రూ . అధికారులు సినిమా చారి శేఖర్ ఇమ్రాన్ కాలని వాళ్ళు నరసింహారావు సునీల్ పవర్ మీనన్ శ్రీనివాస్ స్థానిక నాయకులు యాదగిరి గౌడ్ తదితరులు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆమె కోరారు

# అంగన్ వాడి కేంద్రానికి కాంపౌండ్ నిర్మించాలని విజ్ఞప్తి

**జూలూరుపాడు, ఆగస్ట్ 21 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని అనంతారం గ్రామం నందు చిన్నారులు,బాలింతలు,గర్భిణీలకు పౌష్టికాహారం అందించి పాఠాలు బోధించే అంగన్ వాడి కేంద్రానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన పశువులు, ఇతర జంతువులు యదేచ్ఛగా తిరగటం వలన అపరిశుభ్రంగా,అసౌకర్యంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర్పెచువల్ ఫ్యూచర్స్ లాంచ్ చేసిన జియోటస్, జీరో ట్రాన్సాక్షన్

## ఛార్జెజ్ ఆఫర్ కేవలం రూ.100తోనే క్రిప్టో ఫ్యూచర్స్ ట్రేడింగ్!

**ఖైరతాబాద్ ఆగస్టు 21 (నవభూమి ప్రతినిధి)–** దేశంలోని ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజ్ జియోటస్ కొత్తగా ట్రేడర్ల కోసం పర్పెచువల్ ఫ్యూచర్స్ తన ప్లాట్ ఫారంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సేవలు తమ 12 లక్షల మంది ఇన్వెస్టర్లకు అందుబాటులోకి వస్తాయని కంపెనీ చెప్పింది. భారతీయ క్రిప్టో ఇన్వెస్టర్ల పెట్టుబడి అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఉత్పత్తులను తీసుకురావటాని కంపెనీ ప్రయత్నిస్తోంది. కొత్తగా ఫ్యూచర్స్ ప్రవేశపెడుతున్న క్రమంలో ప్రారంభ ఆఫర్ కింద సెప్టెంబర్ 30, 2025 వరకు ట్రాన్సాక్షన్లు ఉచితంగా ఎలాంటి ఛార్జీలు లేకుండా అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది.ఇన్వెస్టర్ల ఎక్స్ పీరియన్స్ పెంచేందుకు జియోటస్ కొత్తగా పర్పెచువల్ ఫ్యూచర్స్ అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని ద్వారా ఇన్వెస్టర్లు తమకు నచ్చిన క్రిప్టో కాయిన్స్ రియల్ టైంలో ట్రేడింగ్ చేసేందుకు అవకాశం కల్పించబడుతోంది. కేవలం రూ.100 కనీస పెట్టుబడి నుంచి దీనిని ప్రారంభించవచ్చని కంపెనీ వెల్లడించింది. లైవ్ మార్కెట్ అప్ డేట్స్, సురక్షితమైన బ్యాకెండ్ ఇన్ ఫ్రాతో వీటిని జియోటస్ లాంచ్ చేస్తోంది. ఇది పెట్టుబడిదారులు కొత్త ఉత్పత్తులను అధిక నమ్మకంతో ట్రేడింగ్ చేసేందుకు వీలు కల్పించనుంది.వాస్తవానికి క్రిప్టో పర్పెచువల్ ఫ్యూచర్స్ అనేది ఒక కొత్త తరం ఇన్వెస్ట్మెంట్ ఉత్పత్తి. సాధారణంగా ఉండే ఫ్యూచర్స్ మాదిరిగా వీటికి ఎలాంటి ఎక్స్పైయిరీ డేట్ ఉండదు. ట్రేడర్లు తమకు కావాల్సినంత కాలం వాటిని హోల్డ్ చేసుకోవచ్చు. పైగా దీని వల్ల ప్రతిసారి గడువు సమయానికి వాటిని పొడిగించుకునే ఇబ్బంది కూడా ఉండదు.ప్రస్తుతం దేశంలో క్రిప్టో పెట్టుబడిదారుల సంఖ్య రోజురోజుకూ భారీగా పెగుతున్న క్రమంలో వారికి అవసం ´మైన , అనుకూలించ బడిన క్రిప్టో పెట్టుబడి ఉత్పత్తులను తీసుకురావటం తమ లక్ష్యం అని లజియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్లి అన్నారు. ఇది క్రిప్టో మార్కెట్లలో ఉండే ఓలటాలిటీని తట్టుకుని ముందుకు సాగేందుకు కూడా వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. భారత ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా తమ జియోటస్ ప్లాట్ ఫారం పనిచేస్తుందని.. దీనిని మరింత శక్తివంతంగా, సురక్షితంగా ముందుకు తీసుకెళుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఫ్యూచర్స్ లాంచ్ ద్వారా దేశంలోని కొన్ని ఎక్స్ఛేంజీలు అందిస్తున్న సౌకర్యం తమ ఇన్వెస్టర్లకు కూడా అందించబడుతుందని అది కూడా సున్నా రేటుకే అన్నారు సుబ్బురాజ్. దీర్ఘకాలిక పెట్టుబడులకు ఇది మంచి మార్గాన్ని ఏర్పరుస్తుందని చెప్పారు సుబ్బురాజ్. 2017లో స్థాపించబడిన జియోటస్ కంపెనీ ప్రస్తుతం స్పాట్, ఎస్ఐపీ, స్టేకింగ్, ఫ్యూచర్స్ వంటి విభిన్న ఉత్పత్తులను క్రిప్టో ఇన్వెస్టర్లకు అందుబాటులో ఉంచినట్లు సుబ్బురాజ్ వెల్లడించారు. ద్వారా దేశంలో సురక్షితమైన క్రిప్టో ఎకో సిస్టమ్ నిర్మించటానికి జియోటస్ నిరంతరం క–ృషి చేస్తోందని అందుకే లక్షల మంది ఇన్వెస్టర్లకు ప్రథమ ఎంపికగా తమ ఎక్స్ఛేంజీ మారిందని సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ వెల్లడించారు.

# కీర్తి నగర్ కాలనీలో రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు, మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ధర్మకాంట నుండి డి–మార్ట్ వెళ్లే రోడ్ గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్ కాలనీ మెయిన్ ఎంట్రీ వరకు రహదారి సమస్యను వివరించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, "ఈ రహదారి 15 నుండి 20 కాలనీలకు నివాస మరియు వాణిజ్య అవసరాల కోసం అత్యవసరం" అని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ ను మరియు ఎస్.ఈ. చిన్నారెడ్డి, ని కలసి, కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్య అయిన సీసీ రోడ్ నిర్మాణం కోసం వినతిపత్రాన్ని సమర్పించారు.


అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే ప్రజల పట్ల ఉన్న నిబద్ధత మరియు అభివృద్ధిపై దృష్టిని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కీర్తి నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

### ■ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్లకు సన్మానం

**మేడ్చల్– ఆగస్టు 21 :(నవభూమి ప్రతినిధి)–** మేడ్చల్ జిల్లాలో ఇద్దరు మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా ఆర్ వెంకట గోపాల్ బదిలీపై వచ్చారు. గజ్వేల్ మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేస్తున్న వెంకట గోపాల్ కు పదోన్నతి కల్పిస్తూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన వెంకట గోపాల్ పదవి బాధ్యతలను చేపట్టారు.కొత్త కమిషనర్ కు సన్మానం చేశారు.గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కు నూతన కమిషనర్గా నియమితులైన వెంకట గోపాల్ ను కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, కందాడి నరేందర్ రెడ్డి, బైరి ఈశ్వర్, రమణారెడ్డి, కౌకుంట్ల బాబు రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, మాజీ కౌన్సిలర్ రాజేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సాయిపేట మల్లేష్ యాదవ, ఫిలిప్స్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, సురేందర్ రెడ్డి, బలరాం రెడ్డి, నాగార్జున రెడ్డి, వినోద్, సంపత్,









వీరస్వామి, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపరాష్ట్రపతి ఎన్నికలు - 2025 పరిశీలకులను నియమించిన భారత ఎన్నికల సంఘం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** 1.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 కింద లభించిన అధికారాలను వినియోగిస్తూ, భారత ఎన్నికల సంఘం ఈసీఐ2025 ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న ఇద్దరు అధికారులను పరిశీలకులుగా నియమించింది.

2.భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7, 2025న ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ఓట్ల లెక్కింపు 2025 సెప్టెంబర్ 9న జరుగుతుంది.

3.పరిశీలకులుగా నియమించబడిన అధికారులు:

సుశీల్ కుమార్ లోహానీ, ఐఏఎస్ (ఒడిశా: 1995), అదనపు కార్యదర్శి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ.

డి. ఆనందన్, ఐఏఎస్(సిక్కిం: 2000), అదనపు కార్యదర్శి, ఆర్థిక మంత్రిత్వ శాఖ, వ్యయ విభాగం.

4. నితిన్ కుమార్ శివదాస్ ఖాడే, ఐఏఎస్(అస్సాం-మేఘాలయ: 2004), సంయుక్త కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భూసంపదల విభాగం, రిజర్వ్ జాబితాలో ఉంచబడ్డారు.

## మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ ఆదేశాల మేరకు ప్రారంభమైన పనులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** మచ్చ బొల్లారం 133 డివిజన్ లో గల వాటర్ ట్యాంక్ దగ్గర లో గత కొన్ని రోజుల నుండి మెయిన్ వాల్ లికేజి జరుగుతుందని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఈ సమస్యని మన స్థానిక కార్పొరేటర్ జితేందర్ నాథ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని స్థానికులు చెప్పారు. రెండు రోజుల క్రితం తనే స్వయంగా వచ్చి చూసి సంబంధిత అధికారులకు చెప్పి తొందరగా ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాలకు స్పందించిన అధికారులు గురువారం వాటర్ వర్క్స్ సిబంది వచ్చి రిపేరు చేయడం జరిగింది. ఇట్టి విషయానికి మ కాలనీ వాసుల తరుపున మన కార్పొరేటర్ జితేందర్ నాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు విద్యా వెంకట్‌ను పరామర్శించిన బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 21:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాందేవ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సూర్య పేపర్ రిపోర్టర్లు విద్యా వెంకట్, సత్యనారాయణలను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్న రమేష్, ఇద్దరూ త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పట్లోళ్ల నాగిరెడ్డి, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ పార్లమెంట్ లోపల, బయట మొక్కవోని దీక్షతో కృషి

### ■ ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రం,ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి తమ పార్టీ పార్లమెంట్ లోపల,బయట మొక్కవోని దీక్షతో కృషి సల్పుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పార్లమెంట్ ప్రస్తుత సమావేశాలలో బీఆర్ఎస్ నలుగురు సభ్యులం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డితో కలిసి ఢిల్లీ తెలంగాణ భవన్ లో గురువారం విలేకరులతో మాట్లాడారు.తెలంగాణలో నెలకొన్న యూరియా కొరత తీవ్రత గురించి ఈనెల 12వతేదీన కేంద్ర ప్రభుత్వం దృష్టికి తేవడమే కాక పలు సందర్భాల్లో మంత్రులను కలిసి వివరించామన్నారు. రసాయానాలు,ఎరువుల శాఖ మంత్రి జే.పీ.నడ్డాను ఈరోజు కలిసి తెలంగాణ రైతాంగాన్ని తక్షణమే ఆదుకునేందుకు 2లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపవలసిందిగా కోరడంతో సానుకూలంగా స్పందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రానికి వెంటనే 10వేల మెట్రిక్,ఆ తర్వాత 15 వేల మెట్రిక్,వారంలోగా 50వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందిస్తామని,అటు తర్వాత మొత్తంగా 2లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తామని మంత్రి నడ్డా హామీనిచ్చారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు విత్తనాలు, ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడంతో ధాన్యం దిగుబడి 3లక్షల మెట్రిక్ టన్నులకు చేరిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.కాంగ్రెస్ పదేపదే చెప్పిన



మార్పు ఈ యూరియా తోనే తేలిపోయిందని ఎంపీ రవిచంద్ర ఎద్దేవా చేశారు,గతంలో కాంగ్రెస్ పాలనలో మాదిరిగానే ఎరువులు,మంచి నీళ్ల కోసం క్యూలు కడుతున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదన్నారు.పోలవరం (గోదావరి)-బనకచర్ల అక్రమ ప్రాజెక్ట్ ప్రతిపాదనను పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. ఖమ్మం రామకృష్ణారావు ఆర్వోబీ, నిజామాబాద్ జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యలపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశామని పేర్కొన్నారు.అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతంరిజర్వేషన్స్ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడం ద్వారా అమలు చేసి తీరాల్సిందేనని తమ పార్టీ విధానాన్ని పలుమార్లు స్పష్టం చేశామన్నారు.కాంగ్రెస్ ఎన్నికలకు ముందు,ఆ తర్వాత ఇచ్చిన 432 హామీల అమలునకు అన్ని వర్గాల ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.బీఆర్ఎస్ తెలంగాణ కోసమే పుట్టిందని, తెలంగాణ ప్రజలు,రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించడంలో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు కనీస ప్రయత్నం చేయలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.పార్లమెంట్ సమావేశాలు కొనసాగినా, వాయిదా పడినా కూడా ఎరువుల సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచడం ద్వారా సాధిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## దక్షిణ భారతదేశపు అతిపెద్ద సిఎస్ఆర్ సమ్మిట్ కోసం పోస్టర్ ఆవిష్కరణ: నవంబర్ 8న హైదరాబాద్‌లో సమ్మిట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21:** దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమ్మిట్‌కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఇవాళ ఆవిష్కరించారు. ఈ సమ్మిట్ నవంబర్ 8న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ ప్రఖ్యాత సమ్మిట్‌లో ప్రముఖ కార్పొరేట్ నాయకులు, సిఎస్ఆర్ నిపుణులు, అభివృద్ధి రంగ నిపుణులు పాలసీ మేకర్లు పాల్గొనబోతున్నారు. సామాజిక ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి మరియు సహకార భాగస్వామ్యాలపై ప్రభావవంతమైన చర్చల కోసం ఇది ఒక వేదికగా నిలవనుంది పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సమ్మిట్‌కు హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకున్న నిర్వాహకులను అభినందించారు. దేశ నిర్మాణంలో సిఎస్ఆర్ పాత్రను ప్రస్తావిస్తూ, వివిధ రంగాల నుండి వచ్చిన భాగస్వామ్యాలు సామాజిక ప్రభావాన్ని కలిగించడంలో కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సిఈఓ శ్రీ గోనరెడ్డి, ఈవెంట్ లైసెన్సీ శ్రీ ఎదుడొడ్ల వినిల్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ జీవన్ రెడ్డి గారు పాల్గొని ఈ సమ్మిట్‌ను దక్షిణ భారతదేశ సిఎస్ఆర్ రంగంలో ఒక మైలురాయిగా మార్చాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ రాబోయే



సమ్మిట్‌లో వినూత్న సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రదర్శించడంతో పాటు, ఉత్తమ అనుభవాలను పంచుకోవడానికి, వివిధ రంగాలలో భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడానికి ఇది ఒక శక్తివంతమైన వేదికగా మారనుంది.

## మెగాస్టార్ చిరంజీవి 70వ జయంతి వేడుకలకు బండి రమేష్‌ను ఆహ్వానించిన కాపు సంఘ నాయకులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని కూకట్పల్లి అభిమానులు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్‌లో జరగనున్న ఈ వేడుకల్లో ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్, అనంతరం భారీగా అన్నసమారాధన కార్యక్రమం ఉంటుంది. అదేవిధంగా కొంతమందికి వైద్య సహాయం కోసం ఆర్థిక సాయం అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను అభిమానులు ఈ రోజు కలసి ఆహ్వానించారు. వేడుకల్లో గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కూకట్పల్లి కాపు సంఘ గౌరవ అధ్యక్షుడు బచ్చు రాజా, కాపు సంఘ ఉపాధ్యక్షుడు, యువ నాయకుడు బచ్చు మల్లి, పోతురాజు వెంకట




సుభాష్, వలవలనాయుడు, మురళి, కాంగ్రెస్ యువ నాయకుడు శ్రావణ్, పార్టీ సీనియర్ నాయకుడు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఒరియంటేషన్ డే









**మేడ్చల్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో “ఒరియంటేషన్ డే 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమైనవి యువతకు మార్గనిర్దేశం చేస్తూ, యువతలో ఆశ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేలా ఆయన సందేశం అందర్నీ ప్రభావితం చేసింది. విద్యార్థుల ఆకాంక్షలకు అద్భుతమైన ఆరంభంగా నిలిచిన ఈ కార్యక్రమం, వారి ప్రయాణంలో దిశానిర్దేశకంగా మారింది

# సీపీఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** మండలం మహారాజా గార్డెన్స్ లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలకు అఖిల భారతయువజనసమాఖ్యప్రతినిధులుగా అన్ని జిల్లాల నుండి ఎంపికై, ఈ మహాసభలలో పాల్గొన్నారనిఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన రంగాన్ని విస్మరిస్తున్నారని, ప్రధానంగా భారత రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కులను యువతకు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశంలోని యువతను మతం మత్తులో ముంచడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప, దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడానికి కృషి చేయడంలేదనిధ్వజమెత్తారు.నిరుద్యోగ అంశం, రాజీవ్ యువ వికాసం అంశాలపై ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మహాసభలో తీర్మానం ను ప్రవేశపెట్టారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి తరలిరావాలి

- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా
- ఖాజాగూడలో పార్టీ సన్నాహక సమావేశం





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగష్టు 21:** బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆత్మీయ సమావేశానికి భారీగా తరలిరావాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా కోరారు. మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో ఆగష్టు 24వ తేదీన జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆదివారం జరిగే కార్యక్రమం విజయవంతంపై చర్చించడంతో పాటు కార్యకర్తలకు సాయిబాబా పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, నాగపూరి అశోక్ యాదవ్, రమేష్ గౌడ్, పరమేష్, శామ్లెట్ శ్రీనివాస్, అలీం, నవాజ్, ఖాదర్ ఖాన్, మక్బూల్, తాహెర్, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ, అజీమ్, లాయక్ ఖాన్, జాకీర్, బాలరాజ్ గౌడ్, అజయ్ గౌడ్, వినోద్ కుమార్, మణితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగష్టు 21:** రాబోయే గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే అధికారులను ఆదేశించారు. జోన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పలు విభాగాల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం కోసం చెరువులు, బేబీ పాండ్లు సిద్ధం చేయాలని సూచించారు. మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం పెద్ద చెరువు, గౌతం బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువులను శుభ్రం చేయాలని చెప్పారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి వాటిని సిద్ధం చేయాలన్నారు. శోభాయాత్ర మార్గాలలో రహదారుల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. బేబీ పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, అవసరమైన ఇతర అన్ని ఏర్పాటు చేయాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను నియమించాలని సూచించారు.

డెంగ్యూ కేసులు గుర్తించిన ప్రాంతాల్లో నివారణ చర్యలు తక్షణం చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ, ఆయా విభాగాల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నాం



**నాగారం,ఆగస్టు21,(నవభూమి న్యూస్):** నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలో గణేష్ మండపాల ఏర్పాటు, నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం వచ్చే వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం ఉదయం నాగారం స్టార్ ఫంక్షన్ హాల్లో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశం మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కీసర ఆర్ డి ఓ పర్యవేక్షణలో జరిగింది. నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు, కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య అంశాలు:లి గణేష్ మండపాలకు మున్సిపల్ అండ్ పోలీస్ శాఖల ముందస్తు అనుమతి తప్పనిసరి. విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాద నియంత్రణ పరికరాలు, జనరేటర్లు, సౌండ్ సిస్టమ్లపై కచ్చితమైన నిబంధనలు. అనుమతి లేకుండా ఏర్పాటైన మండపాలపై చట్టపరమైన చర్యలు. నిమజ్జనం కోసం ట్రాఫిక్ శాఖ ప్రత్యేక రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరాల నిఘా, పోలీస్ పికెట్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు. ఇరిగేషన్ శాఖ ద్వారా నిమజ్జన కుంటల పరిశుభ్రత, నీటి మట్టం, భద్రతా పర్యవేక్షణ. మత్స్య శాఖ చేపల సంరక్షణ చర్యలు. పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక క్రేన్లు, బార్జిలు సిద్ధం. కీసర ఆర్ డి ఓ మాట్లాడుతూ %-% “ఇది ప్రభుత్వ బాధ్యత కాదు. మండపాల నిర్వాహకులు, కాలనీ సంఘాలు కూడా సమానంగా సహకరించాలి. చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటే వేడుకలు మరింత సజావుగా సాగుతాయి” అని అన్నారు. సమావేశంలో మండప నిర్వాహకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను తెలియజేసి, వాటికి తగిన పరిష్కారం అందిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. పూర్తిగా సహకార వాతావరణంలో ఈ సమావేశం ముగిసింది.

# నిజాంపేట్ శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహెూత్సవం

## పాల్గొన మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ గోకరాజు రంగారాజు కాలేజీ రోడ్లో శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహెూత్సవ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,బొర్రా దేవి చందు ముదిరాజ్, ఆవుల పావని జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ ప్రెసిడెంట్ కోలన్ జనార్దన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోలన్ జయరామ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కోలన్ రాజమోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోలన్ ప్రతాపరెడ్డి , ట్రెజరర్ కోలన్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కోలన్ కమలమ్మ, కోలన్ జ్యోతి, కోలన్ మాధవి,కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, కోలన్ ముత్యంరెడ్డి , గ్రామ పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు

# పోచమ్మ, మైసమ్మ నల్ల పోచమ్మ విగ్రహాల ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్- ఆగస్టు 21:( నవభూమి ప్రతినిధి)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలో పోచమ్మ, మైసమ్మ నల్ల పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులవిరాళాలతోపాటు ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేసిన రెండు లక్షల విరాళాలతో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ రాజ బొల్లారంలో పోచమ్మ మైసమ్మ నల్ల పోచమ్మ అమ్మవార్ల విగ్రహాలను తన చేతుల మీదుగా ప్రతిష్టించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్ రాజ బొల్లారం గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు మండల వ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతర

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 21:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా శుక్రవారం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం,శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు.

# చంద్ర సాగర్ ,అమ్రాబాద్, ఎత్తిపోతల పథకం వెంటనే చేపట్టాలి

## ■ పాలమూరు అధ్యయన వేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ప్రచారం



**షాద్‌నగర్ - ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లాకు అప్పర్ ప్లాట్ కు జరిగిన అన్యాయం మరి ఎక్కడ జరగలేదని పాలమూరు వలస కూలీలుగా నిర్వాసితులుగా మిగిల్చడానికి ప్రభుత్వాల ఎందుకు పూనుకున్నాయని కృష్ణ నది తీరంలో ఈ పరివాహక ప్రదేశంలో మనమే తొలి హక్కు దారులమని మనకు దక్కవలసిన మన నీటిని మనకు దక్కనీయకుండా తరలిస్తున్నారని ఇంజనీర్లు కూడా వాస్తవ పరిస్థితుల పరిశీలనతో న్యాయన్యాయ విచక్షణతో కాకుండా రాజకీయ ప్రేరేపితంగా పనిచేస్తున్నారని ప్రభుత్వాలు సాగునీటి పనుల్లో భాగమవుతున్న కాంట్రాక్టు కంపెనీలు రాజకీయ పార్టీలు నాయకులు అధికారులు ఎంతెంత అక్రమ సంపాదనకు తెగబడుతున్నారో మనం చూస్తూనే ఉన్నామని ఇంత కాలంగా సాగునీటి పారుదల మంత్రులు ఆయా ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మనకు నీరు లేకుండా చేసి మన జీవన ప్రమాణాలు పెరగకుండా చేశారని మన జిల్లా నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈ అన్యాయ నిర్వహణలో భాగమైనారని తప్పితే దిన్ని నిలువరించడానికి చిన్న ప్రయత్నం కూడా చేయడం లేదని ఇప్పటికైనా అప్పర్ ప్లాట్ దిగవ రైతాంగానికి ఎగవన అప్పర్ ప్లాట్ రైతంగనికి మధ్య వివాదాలు తలెత్తకుండా చంద్రసాగర్ రిజర్వాయర్ ఆధారంగా నీరు లిఫ్ట్ చేసి అప్పర్ ప్లాట్ భూములకు సాగునీటి వసతి కల్పించాలని భూగర్భ జలం లోతులోకి వెళ్లిపోయి చిలుము నీరు మాత్రమే దొరుకుతున్న అపర్ ప్లాట్ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఈ సమస్య సౌర గిరిజన వికాస పథకంతో తీరాదని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం సమగ్రంగా వెంటనే ఒక ప్రత్యేక పథకంగా చంద్ర సాగర్ అమ్రాబాద్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని గత మూడు దశాబ్దాలుగా కరువు వ్యతిరేక పోరాట కమిటీ పాలమూరు అధ్యయన వేదిక అప్పర్ ప్లాట్ ప్రజల సమస్యల పరిష్కార కృషిలో భాగమవుతున్నదని సాగునీటి సమస్య తీరితే అప్పర్ ప్లాట్ ప్రజలు నమ్మకంగా సేద్యం చేసుకుంటారని నమ్ముతున్నది అందులో భాగమే ఈ కరపత్ర ప్రచారం యావత్ తెలంగాణ సమాజం దీనికోసం పోరాడాలని విజ్ఞప్తి చేస్తూ పాలమూరు ఆధ్యాయన వేదిక మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో కరపత్రాలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పాలమూరు ఆధ్యాయన వేదిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రవీంద్రనాథ్ ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప మందారం నర్సింలు నరసింహులు గౌడ్ ,వలిగే కృష్ణ ,బాలయ్య తిరుమలయ్య చంద్రశేఖర్ కృష్ణయ్య శివరాములు చంద్రశేఖర్ ఉన్నారు.

# ఆధునాతన తరగతి గదుల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21:(నవ భూమి ప్రతినిధి)** మెడ్చల్ మండలం లోని దబిల్ పూర్ గ్రామంలో వన్ స్కూల్ ఎట్ ఎ టైమ్ ఓఎస్ఎఎ ఉషాట్ సంస్థ నిర్మించిన ఐదు ఆధునాతన తరగతి గదుల పాఠశాల భవనాన్ని గురువారం మాజీ మంత్రి, మెడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లారెడ్డి గ్రామీణ విద్యార్థుల కోసం ఉషాట్ సంస్థచేస్తున్న సేవలుఅనిర్వచనీయమైనవి. సుమారు ?90 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం విద్యార్థులకు సురక్షితమైన ఆధునిక అభ్యాస వాతావరణాన్ని కల్పిస్తుంది. ఒక సంవత్సరం పాటు కృషి చేసి ఈ అద్భుత భవనాన్ని నిర్మించిన ఉషాట్ బృందానికి అభినందనలు తెలిపారు. , ఈ ప్రాజెక్టు దబిల్ పూర్ గ్రామానికి రావడానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రజిత రాజమల్లారెడ్డి దంపతుల సహకారాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు.రాజమల్లారెడ్డి దంపతుల నిరంతర శ్రమ లేకపోతే ఈ ప్రాజెక్టు సాధ్యం కాలేది అని పేర్కొన్నారు. పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక బెంచీలు, కుర్చీలు, లైబ్రరీ వంటి సదుపాయాలు కూడా సమకూర్చాలని ఆయన సూచించారు.ఈ ప్రాజెక్టుకు నిధులు అందించిన శ్రీమతి నిర్మల జే. పుల్లూర్ బెంగళూరు, ఓఎస్ఏఏటి డల్లాస్, యుఎస్ ఏ, మరియు సింక్రాన్ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఓఎస్ఏఏటిఉషాట్ సంస్థ గురించి:2003లో యుఎస్ లో స్థాపించబడిన ఈ సంస్థ, గ్రామీణ భారతదేశంలో పాఠశాల భవనాలు, తరగతి గదులు, టాయిలెట్లు, వంటశాలలు నిర్మించడం ద్వారా విద్యా మౌలిక వసతులను మెరుగుపరుస్తోంది. అలాగే ఓడిఐఎస్ఐ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం భారతదేశంలోని 10 రాష్ట్రాల్లో 1,35,000 మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు నిర్మల జె. పులూరి సింక్రోన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ టీం నరసింహారావుహెచ్.ఎం. వేణు మాధవ్మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రజిత రాజమల్లారెడ్డి మాజీ సర్పంచ గీత భాగ్యారెడ్డి రామోదర్ రెడ్డిమేడ్చల్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్మాజీ వైస్ ప్రెసిడెంట్ గోపని వెంకటేష్ యాదవ్మాజీ సర్పంచ్ సంజీవరావుఘౌస్సత్యనారాయణ శ్రీనివాస్ గౌడ్అశోక్ ఘోషిక శ్రీనివాస్ కె.కొత్త శ్రీరాములు కె. కృష్ణ యాదవ్జె. నరేష్పి. సురేష్చిన్నవినోద్బలరాం రాజశేఖర్వెంకటేష్ ఎక్స్ వైస్ ఎంపీపీ భాస్కర్ యాదవ్దయనంద్ యాదవ్ యూనిస్ పాషాభాస్కర్ జీవన్జైరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# భూ సేకరణలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

## ■ హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్




**మేడ్చల్(నవభూమి బ్యూరో)-** సికింద్రాబాద్ నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థల సేకరణ పురోగతి పై హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్సులో మెట్రోపాలిటన్, హైదరాబాదు, మేడ్చల్ జిల్లా అధికారులతో నిర్వహించారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పయిన వారికి ఆర్ అండ్ ఆర్ పాలసీప్రకారంపరిహారంఅందించాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయంగా ఇళ్లు అందించాలని సూచించారు. అల్వాల్‌లోని సత్యా అపార్ట్ మెంట్ వారికి కలిగే నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శామీర్ పేట లోని భూ సేకరణలో ఉన్న సాయిబాబా గుడి స్థలానికి మరొక చోట స్థలాన్ని కేటాయించి గుడి నిర్మించడానికి గ్రామస్తులను ఒప్పించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి వివరాలు తెలియజేయాలన్నారు. భూసేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన చేపట్టాలని కమీషనర్ అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పాల్గొని కమీషనర్ కు వివరాలు తెలియజేసారు. ఎస్డసి డిప్యూటి కలెక్టర్ మాలతి, అల్వాల్, శామీర్ పేట్ మండల తహాసీల్దార్లుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రియో కిడ్స్ స్కూల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ పరిధిలోని సింహపురి కాలనీ లో మాలాశ్రీ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న రియో కిడ్స్ స్కూల్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి .మాట్లాడుతూ పిల్లల తొలి అడుగు ప్రస్తుత యుగంలో, ప్లే స్కూల్ అనేది పిల్లలు బాహ్య ప్రపంచాన్ని పరిచయం చేసుకునే మొదటి మెట్టు. ఇది వారి సామాజిక, భావోద్వేగ మానసిక అభివృద్ధికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు తమ ప్రయాణాన్ని ఆనందంగా ప్రారంభించే ఈదశలో,పెద్దలుప్రత్యేకంగా పెద్ద పిల్లలుతమ ప్రవర్తనతో చిన్నవారికి ఆదర్శంగా నిలవాలి. ఈ విశిష్ట సందర్భంలో, మమ్మల్ని ఉత్సాహపరిచే విధంగా పిల్లల భవిష్యత్తును మలిచే ప్రయత్నం చేస్తున్న యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సింహపురి కాలనీ అధ్యక్షులు చిట్ల నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, ఎమ్. సంతోష్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, చందు, సంజీవ రెడ్డి, అంజాద్ , జానీ, మణి, అజ్జు, మున్నా పాల్గొన్నారు.

# గణేష్ మండపాలు పెట్టే వారికి అనుమతులు ఇవ్వాలి




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గణేష్ మండపాలను పబ్లిక్ ప్లేస్ లలో పెట్టేవారు ఆన్లైన్లో పర్మిషన్లు తీసుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మండపాలను పెట్టుకునే వారికి ఎలక్ట్రిక్ బిల్లు ఖచ్చితం అనేదానికి సంబంధం లేకుండా ఆన్లైన్లో పర్మిషన్లు అడిగిన వారికి పర్మిషన్లు ఇవ్వాలని సిఐని కోరడంజరిగింది. సానుకూలంగా స్పందించిన హిందూ బంధువుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ గణేష్మండ పనిర్వాకులు బాధ్యతగా ఆన్లైన్లో పర్మిషన్ తీసుకోవాల్సిందిగా గణేష్ ఉత్సవ సమితి తరపున కోరుతున్నాం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్లోగణేష్నవ రాత్రులను విజయవంతంగా పూర్తి చేయడానికి భక్తులందరూ పోలీస్ వారికి సహకరించడంతోపాటు ఈ నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు తగిన చర్యలు చేపట్టాలని హిందూ బంధువుల తరపున బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, సుమన్ రావు, సచిన్, త్రినాథ్, భూపాల్, సురేష్, ప్రహల్లాద, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు


# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఏనుకూరు, నవభూమి, ఆగస్టు 21:** మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి గురువారం పరామర్శించారు. ఏనుకూరు గ్రామానికి చెందిన నునావత్ ప్రేమ్ కుమార్ గత మూడు రోజుల క్రితం మృతి చెందిన సంగతి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి అతని ఇంటి వద్దకు వెళ్లి ప్రేమ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహీంద్రాలో సాంస్కృతిక చైతన్యం

- రూట్' పేరుతో సరికొత్త ఈవెంట్‌కు నాంది
- వర్సిటీ సర్వేలో సంస్కృతిని సృజనాత్మకంగా పునర్నిర్వచించాలని వెల్లడి




**కుత్బుల్లాపూర్-, ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి), 2025:** భారతీయ సంగీత సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ సంగీతం బావి తరాలకు అందించడమే లక్ష్యంగా మహీంద్రా విశ్వవిద్యాలయం లో సరికొత్త ఈవెంట్‌కు నాంది పలికారు. ఈ కళలను భవిష్యత్తు తరాలకు సరికొత్తగా పరిచయం చేసేందుకు 'రూట్స్ ఎట్ మహీంద్రా యూనివర్సిటీ' పేరుతో ఈ కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను శుక్రవారం వర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ యజులు మేడూరి మాట్లాడుతూ నవంబర్లో ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించనున్నామని చెప్పారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడం, భవిష్యత్తు దృష్టి కోణం తమ లక్ష్యమన్నారు. ఆ దిశలో రూట్స్ ఉత్సవం విద్యార్థులకు మరచిపోయిన కళలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన అవకాశాన్ని ఇస్తోందన్నారు.. ఈ ఉత్సవాన్ని విద్యార్థుల కోసం, విద్యార్థులే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ ఉత్సవం కేవలం మన గతాన్ని కాపాడటం మాత్రమే కాదని, భవిష్యత్తు తరాలకు దాన్ని సమకాలీనంగా మార్చి అందించడం కూడా అన్నారు. ఇది విద్యార్థులకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఒక జ్ఞాపకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ ఉత్సవం విద్యార్థులలో నాయకత్వం లక్షణాలు, సాంస్కృతిక రంగంలో వివిధ బాధ్యతలు చేపట్టేలా తయారు చేస్తోందని పేర్కొన్నారు. 'మహీంద్రా' దేశపు సాంస్కృతిక విలువలను కాపాడడంలో ముందుందన్నారు. అనేక కళా కార్యక్రమాలకు సహకారం అందిస్తూ వచ్చిందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎన్నో ఉద్యమాలను ప్రారంభించిందన్నారు. ఇప్పుడు 'రూట్స్ ఎట్ మహీంద్రా యూనివర్సిటీ" అనే కొత్త సంగీత వేదికను పరిచయం చేస్తోందన్నారు. ఇది అంతర్ కళాశాలల ఉత్సవంగా, యువతను సాంస్కృతిక మార్పునకు కేంద్రంగా నిలపనుందని పేర్కొన్నారు. ఈ వేడుక సంగీత మూలాలను కొత్త తరాలతో కలిపే వంతెనలా మారనుందని చెప్పారు. ప్రత్యేక, మరిచిపోయిన కళా రూపాలను ఆధునిక ప్రేక్షకుల ముందుకు తీసుకురానుందని వివరించారు. భారతదేశంలో బహుళ సాంస్కృతిక వారసత్వం కలదు. ప్రతి యాభై నుంచి వంద కిలోమీటర్ల కు ఒక కథ పరిచయం అవుతుంది. ప్రతి మూలలోనూ ఎన్నో కళారూపాలు కలవు. ఇవి మరుగునపడే ప్రమాదంలో ఉన్నాయి. ఈ నేపథ్యంతో మహీంద్రా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో విద్యార్థుల మధ్య ఒక సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆరు వేల ఐదు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. భవిష్యత్తు తరాలు ఈ కళారూపాలను కాపాడటానికి బాధ్యతగా భావిస్తున్నారా? అన్నది తెలుసుకునే ప్రయత్నం జరిగింది. ఆ సర్వే ఫలితాలు సానుకూలంగా వచ్చాయి. దాదాపు 75 శాతం మంది భారతీయ సంగీత సంప్రదాయాలు కోల్పోతే అది వారిని వ్యక్తిగతంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. 60 శాతం మంది ఈ సాంస్కృతిక వారసత్వాన్ని కేవలం కాపాడడమే కాకుండా, సృజనాత్మకంగా పునర్నిర్వచించి భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని విశ్వసిస్తున్నారు. మహీంద్రా యూనివర్సిటీలోని విద్యార్థుల్లో ఉన్న ఈ తపనను సాకారం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం సంప్రదాయాలను కాపాడటం మాత్రమే కాకుండా, వాటిని సృజనాత్మకంగా పునరావిష్కరించి, ఆధునిక స్వరాలతో, డిజిటల్ వేదికలతో కలిపి కొత్త రూపంలోకి తీసుకురావడమే దీని ఉద్దేశ్యం. ఇది జెన్-జెడ్ తరం తమ మూలాలను గౌరవిస్తూ, అంతర్జాతీయ ప్రమాణాలకు సరిపడే సాంస్కృతికంగా చైతన్యవంతమైన భవిష్యత్తును నిర్మించాలనే ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో సంగీత సంప్రదాయాలు మళ్లీ జీవం పొందుతాయి. జానపద సంగీతం, శాస్త్రీయ సంగీతం, ఇతర లోతైన కళారూపాల ద్వారా అపూర్వమైన కథలు ప్రతిధ్వనిస్తాయి. భారతీయ సంగీత వారసత్వాన్ని కాపాడుతూ, అభివృద్ధి చేసుకోవడంలో విద్యార్థులు కేవలం ప్రేక్షకులుగా కాకుండా భాగస్వాములుగా మారే విధంగా ప్రోత్సహిస్తుంది. ఈ వేడుకను మహీంద్రా యూనివర్సిటీలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్యాంపస్‌లోని వివిధ ప్రాంగణాలలో ఆవిష్కృతం కానుంది. ప్రత్యేకంగా రూపుదిద్దిన వేదికలు, అద్భుతమైన అలంకరణలు, స్థానిక పాప్-అప్‌ల ద్వారా క్యాంపస్ ఒక సాంస్కృతిక కేంద్రంగా మారనుంది. భారతదేశం నలుమూలల నుంచి వచ్చే వివిధ సంగీత కళాకారులు ప్రేక్షకులను అలరించనున్నారు. ఇది ఒక అద్భుతమైన సంగీత యాత్రగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# అహ్మద్‌గూడ 2 బిహెచ్‌కే కాలనీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా: జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ -(నవభూమి బ్యూరో)** మేడ్చల్ జిల్లాలో నిదమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి స్థానికులకుతెలిపారగురువారం కీసర మండలంలోని దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటి ఫ్లక్యూవేషన్, ట్రాన్స్ ఫార్మర్లలకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహారీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి వారు ప్రతిరోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రైనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. అంతే కాకుండా మీరురెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయే సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎంఆర్ఒ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# గాజుల రామారంలో సర్వే నెంబర్ 307లో అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు

## పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను జేసిబితో కూల్చివేతలు







**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి)** గాజులరామరం పరిధిలోని ప్రభుత్వ స్థలంలో వేలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.సర్వేనెంబర్ 307లోరెరె కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి లో భూబకాసురుడు రెవెన్యూ అధికారులు, సిబ్బంది కనుసన్నలలో గాలి పోచమ్మ బస్తీలో భూబకాసురుడు ,బొధ నర్సింహా అక్రమ నిర్మాణాలు చేసి, లక్షల రూపాయలకు అమాయక ప్రజలకు అమ్మతు సోమ్ము చేస్తుకుంటున్నాడు.అదే క్రమంలో నిర్మాణాలు చేస్తున్నాడు. మొదటి రోజు రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడానికి వేళ్లగా, నర్సింహా అడ్డ పడడంతో గురువారం పోలీస్ బందోబస్తు మధ్య జేసిబితో రెవెన్యూ అధికారులు ఆద్వర్యంలో సిబ్బంది అక్రమ నిర్మాణాలను నేల మట్టం చేశారు.నర్సంహ్మా పై జగద్గిరిగుట్ట పోలీసుస్టేషన్ లో ప్రభుత్వ భూమి కేసులు ఉన్న విషయం తెలిసిందే.

# మాలలపై దౌర్జన్యాలు చేస్తున్న మార్వాడీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రాష్టంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో మాలలపై దౌర్జన్యాలు చేస్తున్న మార్వాడీలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ మందాల భాస్కర్.. బేరా బాలకిషన్‌లు డిమాండ్



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్. రంగారెడ్డి జిల్లా శివారు ప్రాంతాల్లో "మాలల"పై దాడులు చేస్తూ దౌర్జన్యాలకు దిగుతూ. కులం పేరుతో దూషిస్తున్న మార్వాడీల పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతిపత్రం సమర్పించారు .

**వారం రోజుల క్రితం సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలో ఉన్న**

ఎస్ కె జ్యువెలర్స్ వద్ద దళిత మాల కులానికి చెందిన సాయి కుమార్ అనే వ్యక్తిపై ఆ కారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించి. దౌర్జన్యాలు చేసిన మార్వాడీలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తో పాటు హత్య ప్రయత్నం సెక్షన్లు పెట్టి కఠినంగా శిక్షించాలని గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ బాలన్న జేఏసీ ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ బాలన్న లు మాట్లాడుతూ.. ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరించి మాలలకు విద్య ఉద్యోగాల్లో రోస్టర్ విధానం ప్రవేశపెట్టి ఉద్యో గాలు రాకుండా చేసి అన్యాయం చేస్తున్నారని ఇంకొక పక్క ఇదే అతనుగా భావించి హైదరాబాద్ రాజధాని నగరంలో మాలలను టార్గెట్ చేసి మార్వాడీలతో దాడులు చేయిస్తున్నారని మాలలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోషులను వెంటనే అరెస్టు చేయాలని. లేకపోతే గ్రేటర్ హైదరాబాద్ నగరం బందుకు పిలుపు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ వీరస్వామి. కొప్పుల అర్జున్. గోపి సత్యనారాయణ. అరుణ్.కార్తీక్ లు పాల్గొన్నారు

# రాజ్యాంగబద్దసంస్థలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారం చేజిక్కించుకుంది

# సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ఆగ్రహం

- సిబిఐ,ఈడి న్యాయవ్యవస్థ నునీతి ఆయోగ్ సంస్థలను స్వంతంగా బిజెపి పనిచేయనీయడం లేదు
- సిపిఐ మహాసభలో మాట్లాడుతున్నా : సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి)** స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగబద్ద సంస్థలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారాన్నికేంద్రీకృతంచేసుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానేసిబిఐ,ఈడి,న్యాయవ్యవస్థ, నీతి అయోగ్ తదితర వ్యవస్థలను స్వతంత్రంగా పనిచేయనివ్వడంలేదని విమర్శించారు. చివరకు ప్రధానమంత్రి కార్యాలయం ఏది చెబితే రాష్ట్రపతి భవన్ అది చేసే స్థాయికి పరిస్థితి దిగజారిందన్నారు. మరోవైపు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను,ప్రయోజనాలనుకాపాడడంలో ప్రధాన మోదీ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. మేడ్చల్ జిల్లా 'కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్' గాజుల రామారం'కామ్రేడ్ ఎన్.బాలమల్లేశ్ హాల్'లో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో రెండవ రోజు ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగించారు. డాక్టర్ నారాయణ మాట్లాడుతూ భారత పార్లమెంటరీ వ్యవస్థను కుదించి నాశనం చేయడం ద్వారా దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశాభివృద్ధి జరగడంలేదని, కార్పొరేట్ సంస్థల అభివృద్ధికి కుట్ర జరుగుతున్నదని, బిజెపిని వ్యతిరేకించే వారిని రాజకీయ కక్షతో జైలులో పెట్టడం, నక్సలైట్ల అంతం పేరుతో అటవీ, గిరిజన సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ముప్పు రోజులు జైలులో ఉంటే చట్టసభల పదవులను రద్దు చేసేందుకు చట్టం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఒక వేళ అలాంటి చట్టం తీసుకువస్తే దాదాపు రెండేళ్లు జైలులో ఉన్న అమిత్‌షా పదవినే తొలుత రద్దు చేయాలన్నారు. దేశంలో వసూలు అవుతున్న రూ.22 లక్షల కోట్లలో సామాన్య ప్రజలు, సంపన్నులు చెల్లిస్తున్న వాటా ఎంతో ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదని నారాయణ ప్రశ్నించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా బెదిరింపు, బ్లాక్‌మెయిల్ దోరణిని అవలంభిస్తున్నదని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశంఅమెరికాకు భయపడాల్సిన అవసరం ఏమిటని డాక్టర్ నారాయణ ప్రశ్నించారు. భారత అలీన విధానానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్ తదితర దేశాలకు మద్దతు ఇస్తుందన్నారు.

ఉప రాష్ట్రపతి స్థాయి వ్యక్తి రాత్రికి రాత్రి మాయం కావడం చరిత్రలో మొదటిసారిఉప రాష్ట్రపతి స్థాయి వ్యక్తి చట్ట సభ నుంచి రాత్రికి రాత్రి మాయం కావడం భారతదేశ చరిత్రలో మొదటిసారి అన్నారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతు కోసం ఎంపిల లొసుగులను ఆసరాగా చేసుకుని ఈడి, ఐటి దాడులను చేస్తున్నారని, వారికిలొంగితేక్షమాభిక్ష పెడుతున్నారని, లొంగకపోతే జైలుకు పంపుతున్నారన్నారు. చివరకు ఉప రాష్ట్రపతి ఎన్నికలో సైతం ప్రజాప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎపిలోని చంద్రబాబు నాయుడు, జగన్ పార్టీ సభ్యులు బిజెపి అభ్యర్థికి ఓటు వేయనట్లయితే మరుసటి రోజే వారు జైలులో ఉంటారన్నారు. బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోటిడిపి,వైఎస్ఆర్‌సిపిలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో అవగాహన ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధానాలను అవలంభించినా అందుకు మద్దతు తెలిపాల్సిన అవసరం లేదని, విధానాల ఆధారంగా మద్దతు ఇవ్వాలని, అవసరమైతే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ట్రాన్స్‌జెండర్‌లకు సభ్యత్వం ఇవ్వాలిసమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్న ట్రాన్స్‌జెండర్‌లకు కూడా కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం ఇవ్వాలని, వారి సమస్యలపై దృష్టి సారించాలని డాక్టర్ నారాయణ సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయనట్లయితే ప్రజా సంఘాల మనుగడ కష్టసాధ్యమని, ప్రజాపోరాటాలుకొనసాగించాల్సిందేనని ఆయన ఉద్ఘాటించారు.






పార్టీలో యువత, విద్యార్థులు, మహిళలను పార్టీలో ప్రొత్సహించాలలన్నారు. వెనుకబడిన తరగతుల (బిసి) కు 52 శాతంరిజర్వేషన్‌ను,రాజ్యాంగపరమైన హక్కులను కల్పించాలని బిసిలు చేస్తున్న పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, వారితో కలిసికదనరంగంలోకిదిగాల్సిందేనన్నారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి).** నియోజకవర్గ 129 సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో మహారాజ్ రామ్ సింగ్ తనయుడు దశరథ్ ఏర్పాటుచేసిన లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే తీజ్ పండుగకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించరు. భాస్కర్ మాట్లాడుతూ ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా ప్రకృతిని ఆరాధించే మొలకల పండుగగా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ నాయక్ , దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ , మన్య నాయక్ , రాము నాయక్, ముకుంద రావు బంజారా కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలలు ,బీసీ హాస్టళ్లలో తాజా పరిస్థితులపై మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ , కమిషనర్ బాల మాయాదేవి , గురుకుల సెక్రెటరీ సైదులు, జాయింట్ సెక్రెటరీలు శ్యామ్ ప్రసాద్ ,తిరుపతి రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ వర్షాలు కుస్తుండటం ,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో గురుకుల పాఠశాలలు, హాస్టల్ లలో విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని పాఠశాలల ప్రిన్సిపల్ లు ,వార్డెన్ లకు ఆదేశాలు. విద్యార్థులకు విధిగా సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. పాఠశాలలు, హాస్టల్ లలో గడ్డి ,ఇతర బుష్ క్లియరెన్స్ చేయాలి.. కీటకాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి తాగు నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి వంట పత్రాలు శుభ్రంగా ఉంచుకోవాలి విద్యార్థులకు స్కూల్ యూనిఫాం ,బెల్ట్, సాక్స్,స్పోర్ట్స్ పూర్తి చేయాలి సరైన సమయంలో పాఠ్యాంశాలు పూర్తి చేయాలి అన్ని పాఠశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యానని ..ఎక్కడైనా ఖాళీలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు

## ఈదుల వాగుపై బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు?

**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 21 నవభూమి:** రాజాపురం, మర్రిగూడెం గ్రామాల మధ్య ఉన్న ఈదుల వాగు పై బ్రిడ్జి గత 6 స%శీ%వత్సరాలు గడిచిన మొదలు పెట్టని వైనం. తారు రోడ్డు మాత్రం పోశారు. గత ఏడాది ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి ఫోటోలు దిగి వెళ్ళారు కానీ ఇంతవరకు ఉసే లేదు. ఇకనైనా మాకు వంతెన నిర్మాణం గురించి ఆలోచించాలని ఇరు గ్రామాల మధ్య రైతులు కోరుతున్నారు.

# అనుమతి లేని అక్రమ షెడ్డులను పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

- అక్రమ షెడ్డుల యాజమానుల నుంచి లక్షల్లో ,వసూలు చేస్తున్నా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది
- మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం- టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం మూలంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని అనుమతులు లేకుండా పుట్టగోడుగుల అక్రమ షేడ్డులు వ్యాపారాలు సాగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటు,వైపు దాఖాలాలు లేవు, టౌన్ ప్లానింగ్ లో చైనుమెన్లు అక్రమ షేడ్డులు నిర్మిస్తున్న యాజమానులు లక్షల్లో వసూలు చేస్తారన్నారనీ విమర్శలు వస్తున్నాయి. వారిని ఇదిమి అనే నాధుడు లేకపోవడం వల్ల ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందన్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని భౌరంపేట్ సింహపురి కాలనీలో అనుమతులు లేకుండా వ్యాపారాలు చేసుకునేందుకు అక్రమ షేడ్డులు నిర్మాణాలు జరిగి వ్యాపారాలు ఓ వైపు మరో షేడ్ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులతో పాటు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదని అంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారితో పాటు, చైనుమెన్లు లాభం లేదంటున్నారు. అక్రమ షెడ్డు లు నిర్మాణాలు చేస్తున్నా. యాజమాన్యాల నుంచి అందినంత వసూలు చేసుకొని వదిలేస్తున్నారని వివర్శ లు వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్,టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించక పోవడం వెనుక రాజకీయ నాయకులు వృత్తి డి తో వదలేస్తున్నా రానీ ఆరోపణలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారి,సిబ్బంది పనితీరు పై మండిపడుతున్నారు. ఉన్నా లేకున్నా ఒకటేనన్నా అనుకుంటున్నారు. అక్రమంగా వేస్తున్న షెడ్డుల పై అధికారుల చర్యలు తీసుకుంటారా లేదా చూడాల్సిందే.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: సిపిఎం



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 21:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతినగర్, నిజాంపేట్ ,బాచుపల్లి రెవెన్యూ డివిజన్స్ లో స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించి కమిషనర్ కు సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి వెంకటరామయ్య కమిషనర్ కి కార్పొరేషన్ పరిధిలోని సమస్యలను వివరించటం జరిగింది. ముఖ్యంగా ప్రగతి నగర్ మూడో డివిజన్ పరిధిలో మంచినీరు సరఫరా ఐదు రోజులకు ఒకసారి వస్తున్నందు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రగతి నగర్ లో బస్సు షెల్టర్ల సమస్య తీవ్రంగా ఉందని మహిళలు పిల్లలు సామాన్య ప్రజానీకం బస్సుల కొరకు వర్షంలో తడుస్తూ నిలబడి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. తక్షణమే బస్సు షెల్టర్ ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డ్రైనేజ్ పైప్ లైన్లు సైజు పెద్దవిగా మార్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో పారిశుధ్య సమస్య పెద్ద ఎత్తున అపరిష్కృతంగా ఉండటం వల్ల స్థానికంగా ప్రజానీకం తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనిప్రమాదాలనునివారించాలని కోరారు. రాజీవ్ గృహకల్ప లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్ని రోడ్లు సిసిరోడ్లువేసిప్రజలకుసౌకర్యవంతంగా ఉండే విధంగా చూడాలన్నారు. రాజీవ్ గృహ కల్ప నుండి డబల్ బెడ్ రూమ్ వైపు వెళ్లే దారిలో నాల మీద బ్రిడ్జి రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూర్తి చేయాలన్నారు. బాచుపల్లి లో 18 19 డివిజన్లో అంబేద్కర్ కాలని స్మశాన వాటిక మౌలిక సదుపాయాలు లేకప్రజానీకంఉపయోగించుకోవటానికి అనేకఇబ్బందులుపడుతున్నారన్నారు. కావున స్మశాన వాటికలో విద్యుత్ సరఫరా లైట్లు స్నానపు గదులు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు నిర్మాణం చేయాలని కోరారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు శంకుస్థాపన చేశారు కానీ పని ప్రారంభించలేదని ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ బోరు మోటర్ రిపేరు చేయించి వెంటనే అంబేద్కర్ కాలనీ వాసులకు నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కాలనీలోని ఎలక్ట్రిసిటీ పోల్ నంబర్లు 224, 2 25, 226 ఉన్నగల్లీలోసిసిరోడ్వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు సంతోష్ ,ఎం. చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, స్థానిక సిపిఎం నాయకులు ఎన్ బాలాపీరు, వెంకటేశ్వరరావు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం



**ఉప్పల్ -నవభూమి:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం మహారాజా గార్డెన్స్‌లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలకు అఖిల భారత యువజన సమాఖ్య ప్రతినిధులుగా అన్ని జిల్లాల నుండి ఎంపికై,ఈ మహాసభలలో పాల్గొన్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర తెలిపారు.అదే విధంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువజన రంగాన్ని విస్మరిస్తున్నారని, ప్రధానంగా భారత రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కులను యువతకు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం దేశంలోని యువతను మతం మత్తులో ముంచడానికి,ప్రయత్నిస్తున్నారే తప్ప,దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడానికి కృషి చేయడం లేదని ధ్వజమెత్తారు. నిరుద్యోగ అంశం,రాజీవ్ యువ వికాసం అంశాలపై ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మహాసభలో తీర్మానంను ప్రవేశపెట్టారు.